క్లుప్తంగా

తిరుపతమ్మ తల్లి కల్యాణం

కూసుమంచి: మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో గురువారం గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ తల్లి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారి కల్యాణాన్ని జరిపించారు. ఉపాధ్యాయుడు తేజావత్ రాంకోటి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ధర్మకర్త మెండం బాలగురవయ్య, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి..

కూసుమంచి: మండలంలోని చేగొమ్మ, జీళ్లచెరువు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఖమ్మం ఆధ్వర్యాన పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బొల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడగా.. క్లబ్ బాధ్యులు గెల్లా శ్రీరామ్, వెంకయ్య, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించాలి

తిరుమలాయపాలెం: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి రక్షణ పొందాలని ఎస్ఐ కూచిపూడి జగదీష్ అన్నారు. గురువారం మండలంలోని గోల్‌తండాలో గల ఓ ఇండస్ట్రీస్‌లో లక్ష్మీగ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యాన హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించే ఏర్పాటు చేసిన స్టిక్కర్లను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శెర్విరాల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన



ప్రదర్శనలు ఇస్తున్న సిబ్బంది

ఖమ్మం రాపర్తినగర్: నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యాన గురువారం ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రదర్శనలు నిర్వహించగా.. డీఆర్‌డీఓ సన్యాసరావు, ఎంసీహెచ్ఆర్‌డీ మేనేజర్ ఆనంద్‌కుమార్, ఆపద మిత్రలు, సింగరేణి కాలరీస్ విపత్తు నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రాచలానికి గోటి తలంబ్రాలు...

తిరుమలాయపాలెం: భద్రాచలంలో శ్రీ సీతారాములు కల్యాణానికి మండలంలోని జల్లేపల్లి, పిండిప్రోలు గ్రామాల నుంచి గోటితో వలిచిన తలంబ్రాలను గురువారం భద్రాచల రామాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పూజలు చేసి మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు పోట్ల జగదీష్, దివ్వెల శ్రీనివాస్, పోట్ల వాసుదేవరావు, పోట్ల నాగన్న, ఉపేందర్, వీరస్వామి, నాగేశ్వరరావు, హనుమంతరావు, సుధాకర్, రమ, నీలిమ, వినోద, కళ్యాణి, సునీత, లత తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభమేళా పవిత్రజలాల పంపిణీ

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి వీరభద్రప్రసాద్ ఆధ్వర్యాన మహాకుంభమేళాలో సేకరించిన పవిత్ర జలాలను 37వ డివిజన్‌లో గురువారం ఇంటింటికి పంపిణీ చేశారు. బీజేపీ శ్రేణులు మందా సరస్వతి, బోయినపల్లి చంద్రశేఖర్, చింతమల్ల వీరస్వామి, పిల్లల వెంకటనారాయణ, సూరి విష్ణు, తదితరులు పాలొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కోర్టు
వినోద	ఛావా
సాయిరాం	రాక్షస
ఆదిత్య	రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్, దిల్రూబా
శ్రీనివాస	ఆఫీసర్ ఆన్ డ్యూటీ, తండేల్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	4
వంకాయ	28		20
బెండకాయ	48	పాలకూర	4
పచ్చిమిర్చి	24		20
కాకర	38	చుక్కకూర	4
బోడ కాకర	120		20
బీర	54	తోటకూర	4
దొండ	44		10
పొట్లకాయ	38	గోంగూర	3
చిక్కుడు	84		20
గోరుచిక్కుడు	54	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		25
చామగడ్డ	58	పుదీన	1
క్యారెట్	34		20
క్యాప్సికం	44	-ఖమ్మం వ్యవసాయం	

జయహోలీ..!



ఓ దుకాణంలో విక్రయిస్తున్న వివిధ రకాల హోలీ గన్స్

- రంగుల పండగకు సిద్ధం
- జనం మెచ్చేలా రంగులు, వాటర్ గన్స్
- విక్రయాలతో మార్కెట్లు బిజీ బిజీ
- భిన్న ఆచారాలతో వేడుకలు

నేడు హోలీ వేడుకలు

ఖమ్మంగాంధీచౌక్: రంగుల హోలీ రానే వచ్చింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా అన్ని వర్గాల ప్రజలు ఈ వేడుకలు జరుపుకునేందుకు సద్ధమయ్యారు. ప్రతీ ఏటా వసంత కాలంలో పాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండగను ప్రాంతాలను బట్టి దోల్ యాత్ర, వసంతోత్సవ్ పండుగ, ధులండి అని పిలుస్తుంటారు. మన దగ్గర హోలీ, రంగుల పండుగ అని చెప్పుకుంటాం. కాగా, మార్కెట్‌లో పండగకు సంబంధించిన రంగులు, వివిధ రకాల వస్తువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

కామదహనంతో వేడుకలు ప్రారంభం

ఈ పండుగ ప్రధాన ఘట్టం మండుతున్న హోలీ మంటలు. విజయదశమి రోజున రావణుడి ప్రతిమను దహనం చేసినట్లు ఈ పండుగ రోజున హోలికను దహనం చేస్తారు. ఈనేపథ్యాన కొందరు కూడళ్లలో కర్రలను కుప్పలుగా వేసి ప్రతిమలను దహనం చేస్తారు. మరికొందరు సంప్రదాయమైన పూజలు చేసి మంటలకు ప్రదక్షిణలు చేస్తారు. ఆ తరువాత లేదా మరుసటి రోజు దుల్‌హెండి(రంగులు) జరుపుకుంటారు.

భిన్న ఆచారాలతో..

భిన్న మతస్తులు, కులస్తులు పురాతన సంప్రదాయాల ప్రకారం వారి వారి ఆచారాల్లో ఈ పండుగను జరుపుకుంటారు. అయితే మన దగ్గర బంజారా, లంబాడా కులస్తులు వారి భాషల్లో పాటలు పాడుతూ వేడుకలు జరుపుకుని వారికి ఇష్టమైన వంటలను చేసి సామూహికంగా తింటారు. కొన్ని తండాల్లో ఈ పండగను మూడు రోజుల పాటు జరుపుకోవడం ఆనవాయితీ. ఇక్కడి మరాఠీలంతా ఒకే చోటుకు చేరి పాటలు పాడుతూ దాండియా నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడుపుతారు.

ప్రత్యేక కార్యక్రమాలు..

ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాల్లో హోలీ ఈవెంట్స్ పేరిట ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పిల్లల కోసం ప్రత్యేకంగా డీజే సాంగ్స్, రంగులతో హోలీ సంబరాలు, టమాటా బాత్ తదితర కార్యక్రమాలను నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వీటితో పాటు ఆహారాన్ని కూడా అందించే విధంగా నిర్ణయించారు.

విక్రయాల జోరు..

మార్కెట్‌లో భిన్నమైన రంగుల విక్రయాలు సాగుతున్నాయి. వ్యాపారులు ఢిల్లీ, రాజస్తాన్ తదితర ప్రాంతాల నుంచి రంగులు తెప్పించి మరీ విక్రయిస్తున్నారు. రంగులతో పాటు రసాయనాలతో తయారుకానీ వాటర్ కలర్స్, హెర్బల్ కలర్స్ వంటిని మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి. పిల్లల కోసం వివిధ రకాల వాటర్ గన్స్ విక్రయిస్తుండగా.. ఒక్కో గన్ రూ. 20 నుంచి రూ.400 వరకు పలుకుతోంది. వాటితో పాటు తోటల్లో పురుగు మందులు పిచికారీ చేసేలా వాడే స్ప్రేయర్ నూతనంగా మార్కెట్‌లోకి వచ్చింది.



హోలీ గన్స్‌తో పిల్లలు

హెర్బల్ కలర్స్‌తో..



బంధువులు, స్నేహితులమంతా కలిసి హెర్బల్‌తో తయారు చేసిన కలర్స్‌తో హోలీ జరుపుకుంటాం. రసాయనాలతో కూడిన రంగులతో జుట్టు రాలే ప్రమాదం ఉందని, అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉన్నందున ఈ కలర్స్‌ను వినియోగిస్తున్నాం.

– ఎస్.విజయలక్ష్మి, నాయుడుపేట, ఖమ్మం రూరల్ మండలం

స్నేహితుల పండుగ..



హోలీ అంటే మహా సరదా. ఈ పండుగకు వివిధ ప్రాంతాల్లో ఉన్న స్నేహితులంతా కలుసుకుని రంగులు చల్లుకొని సంతోషాలను పంచుకుంటాం. గ్రామ సమీపంలోని చెరువులో సరదాగా స్నానాలు చేసి, సామూహికంగా భోజనాలు చేస్తాం.

– షేక్ సుభాని, వైరారోడ్, ఖమ్మం

మార్కెట్ బాగుంది..



హోలీ మార్కెట్ చాలా బాగుంది. పిల్లలు మొదలు పెద్దల వరకు ఆసక్తి కనబరుస్తూ అవసరమైన వస్తువులు కొంటున్నారు. పిల్లలు ఇష్టమైన గన్స్ కొంటుండగా.. మహిళలు, పెద్దలు చర్మ సౌందర్యాన్ని కాపాడుకునేలా హెర్బల్ కలర్స్ కొంటున్నారు.

– శివకుమార్, విక్రయదారుడు, కస్బాబజార్

సహజమైన రంగులే వాడాలి



చర్మాన్ని రక్షించే సహజమైన రంగులతో పండుగ జరుపుకోవాలి. దుస్తులు పూర్తిగా ధరించి రంగులు చల్లుకోవాలి. కళ్లు, ముఖం, ముక్కుల్లోకి రంగులు వెళ్లకుండా చూసుకోవాలి. డీహైడ్రేట్ కాకుండా నీటిని తీసుకోవాలి. కొబ్బరినూనెతో అంటిన రంగులను తొలగించవచ్చు.

– డాక్టర్ ఎం.అనుపమ, డెర్మటాలజిస్టు

పన్నుల వసూళ్లు వేగిరం..

- 17 రోజుల్లో రూ.8 కోట్ల వసూళ్లకు చర్యలు
- పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు
- పన్నులు వసూళ్లలో వెనుకబడిన సిబ్బందికి షోకాజ్ నోటీసులు



పన్నుల వసూళ్లను పరిశీలిస్తున్న ఈఈ కృష్ణాలాల్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలక సంస్థకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న ఆస్తి పన్నుల వసూళ్లను అధికారులు వేగవంతం చేశారు. 2024–25 ఆర్థిక సంవత్సరం ముగింపునకు చేరుతుండడంతో ఈ ఏడాది వసూళ్లు చేయాల్సిన పన్నులు, బకాయిలను ఈ నెల 31 నాటికి వసూలు పూర్తి చేయాలనే లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య నిరంతరం పన్నుల వసూళ్లపై సమీక్షిస్తూ అధికారులు, సిబ్బందికి సూచనలు చేస్తున్నారు. ఇక క్షేత్ర స్థాయిలో పన్నులను వసూలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్న సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారు. దీంతో సిబ్బంది అలసత్వం వీడి పన్నుల వసూళ్లపై దృష్టి సారించారు. గతేడాది బకాయిలు, ఈ ఏడాది పన్నులతో కలిపి రూ.34 కోట్లకు పైగా పన్నులను వసూలు చేయాల్సి ఉంది. ఇక ఈ ఏడాదికి సంబంధించి సుమారు 80 వేల అసెస్‌మెంట్‌లకు గాను రూ.32 కోట్లు లక్ష్యంగా కాగా.. ఇప్పటి వరకు రూ.24 కోట్లు వసూలు చేశారు.

ప్రత్యేక అధికారుల కేటాయింపు..

పన్నుల వసూళ్ల స్టేటస్‌ను నిరంతరం పర్యవేక్షించేందుకు కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రత్యేక అధికారులను కేటాయించారు. ఈఈ కృష్ణాలాల్‌తో పాటు డీఈఈలు ధరణికుమార్, టి.శ్రీనివాసులు, ఏఈలు ఎం.బాబు, కుమారస్వామిలను ప్రత్యేక అధికారులుగా నియమించగా.. వీరు రోజూ ఉదయం, సాయంత్రం ఆయా డివిజన్లలో పర్యటిస్తూ పన్నుల వసూళ్లపై ఆరా తీయాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్లు కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు ఇతర సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు సిఫార్సు చేసే అధికారాన్ని కమిషనర్ వీరికి ఇచ్చారు.

కేఎంసీ సమాచారం..

డివిజన్‌లో కమిషనర్ పర్యటన

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 57వ డివిజన్‌లో గురువారం స్థానిక కార్పొరేటర్ ఎండీ రఫీదా బేగం ముస్తఫాతో కలిసి కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఏర్పాటుతో పాటు అంగన్‌వాడీని ఆధునికీకరించాలని కార్పొరేటర్ కోరగా.. ఆయన వాటి ఏర్పాటుకు హామీ ఇచ్చారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రెయినేజీలు, రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ ముస్తఫా, దేవుళ్ళ ప్రసాద్, బట్టు స్టాలిన్, దేవి సింగ్, రాజా, పరుశరాం, మలేష్, మస్తాన్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుదారులతో మాట్లాడండి

2020 ఆగస్టు 26కు ముందు ఎల్ఆర్ఎస్‌కు రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో మాట్లాడి వారితో ఫీజు చెల్లించేలా చూడాలని మెప్మా సీఓలు, ఆర్పీలకు అధికారులు సూచించారు. గురువారం కేఎంసీ కార్యాలయంలో మెప్మా సీఓలు, ఆర్పీలతో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వసుంధర సమావేశం నిర్వహించారు. సీఓలు తమ పరిధిలోని ఆర్పీలతో దరఖాస్తుదారులతో ఫోన్ చేయించి ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తుదారుల కోసం మొబైల్ యాప్, ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్, కౌంటర్లు అందుబాటులో ఉంచామని, వారికి సంబంధించిన సమాచారం సులువుగా తెలుసుకోవచ్చని అన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపడాలి

నగరంలోని 48వ డివిజన్‌లో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఈఈ కృష్ణాలాల్, శానిటరీ అధికారులతో కలిసి పర్యటించారు. ఎఫ్‌సీఐ గోడౌన్స్ వద్ద ఉన్న సైడ్ కాలువలను పరిశీలించగా పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో వెంటనే వాటిని శుభ్రం చేయించాలని ఆదేశించారు.

జరిమానాలు

ట్రేడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారాలు చేస్తున్న వారికి, వ్యర్థాలను రోడ్ల వెంట పోస్తున్న వారికి కేఎంసీ అధికారులు జరిమానా విధించారు. 37వ డివిజన్‌లో ట్రేడ్ లైసెన్సు లేకుండా నిర్వహిస్తున్న మూడు వ్యాపార సముదాయాలకు అధికారులు రెండింటికి రూ.2 వేల చొప్పున, ఒకదానికి రూ.5 వేలు చొప్పున జరిమానా విధించారు. అలాగే 9వ డివిజన్‌లో రోడ్ల వెంట వ్యర్థాలు పోసిన పండ్ల వ్యాపారులకు రూ.500, రూ.1000లు, 3వ డివిజన్‌లో ఓ వ్యాపారికి రూ.2 వేలు జరిమానా విధించారు.

మట్టి రోడ్డు లేని నగరమే ధ్యేయం

ఖమ్మం మామిళ్లగూడెం: మట్టి రోడ్డు లేని నగరంగా తీర్చిదిద్దడమే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధ్యేయమని మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్‌లో రూ.5లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును గురువారం ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. డివిజన్ ప్రజలకు కార్పొరేటర్లు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి డివిజన్ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరేందర్ తేజ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు సింగం అంజయ్య, తొగరు భాస్కర్, నాగేశ్వరరావు, కొమరయ్య, యాదయ్య, జెట్ట కృష్ణయ్య, ఉప్పలయ్య, దేవర వెంకన్న, చంద్రమ్మ, బలరాం శంకర్, ఆంజనేయులు, మల్లయ్య, శ్రీనివాస్, వీరాచారి, వెంకటేశ్వర్లు, రమేష్, తుల్మా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న మేయర్ నీరజ

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న డీఈ రామారావు

ఖమ్మంవ్యవసాయం/ఖమ్మంమామిళ్లగూడెం: నగరంలోని బురహాన్‌పురం వడ్డెర కాలనీలో రాబోయే వేసవిలో విద్యుత్ అంతరాయాలు కలగకుండా ఏర్పాటు చేసిన 100 కేవీఏ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్‌శాఖ ఖమ్మం టౌన్ డివిజన్ ఆపరేషన్స్ డీఈ నంబూరి రామారావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏడీఈ నాగార్జున, ఏఈ రవి, స్థానిక కార్పొరేటర్ శీలంశెట్టి రమ, వీరభద్రం, స్థానికులు పాల్గొన్నారు.

ఇంటింటికీ రంజాన్ కిట్లు..

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలో జేఐహెచ్ ఖిల్లా విభాగం ఆధ్వర్యాన గురువారం ఇంటింటికీ వెళ్లి రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖిల్లా అధ్యక్షుడు అబ్దుల్ మల్లిక్ మాట్లాడుతూ.. పేదలు సైతం రంజాన్‌ను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో కిట్లు అందించామన్నారు. జమాతె ఇస్లామీ హింద్ సభ్యులు ఖలీల్ అహ్మద్‌ఖాన్, ఫయాజ్, అబ్దుల్ రాపె, షేక్ ఇలియాస్, మొయినుద్దీన్, అబ్దుల్ రజాక్, ఇంతియాజ్, గౌస్, నిహాల్ అహ్మద్‌లు బృందాలుగా ఏర్పడి కిట్లు పంపిణీ చేశారు.

విద్యుత్ పనుల పరిశీలన

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం డివిజన్‌లోని టౌన్–1 విభాగంలో వేసవి ప్రణాళిక పనులను నోడల్ అధికారి, పీఎంఎం ఎస్ఈ నాగప్రసాద్ స్థానిక కన్‌స్ట్రక్షన్ డీఈ హీరాలాల్‌తో కలిసి గురువారం పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేసిన రెండు 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు, తిరుమలాయపాలెం సెక్షన్ 33 కేవీ లింక్‌లైన్ పనులను పరిశీలించారు. ఖమ్మం టౌన్–4 సెక్షన్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన 12.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం జిల్లా స్టోర్‌ను సందర్శించి రికార్డులను తనిఖీ చేసి అన్ని సెక్షన్లకు మెటీరియల్ సకాలంలో అందేలా చూడాలన్నారు.

రూ.3.50లక్షలతో ట్రాన్స్‌ఫార్మర్..

ఖమ్మంరూరల్: మండలంలోని గుదిమళ్లలో రూ.3.50 లక్షలతో 25 కేవీడీటీ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఏర్పాటు చేశారు. సమ్మర్ యాక్షన్‌లో భాగంగా లోఓల్టేజ్ సమస్యలు పరిష్కరించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు డీఈ సీహెచ్. నాగేశ్వరరావు తెలిపారు.

పాడితో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

నేలకొండపల్లి: పాడితో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ డాక్టర్ రూప్‌కుమార్ సూచించారు. గురువారం మండలంలోని కట్టుకాచారంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, గోపాలమిత్ర సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పశువులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. అనంతరం లేగదూడల ప్రదర్శన నిర్వహించగా.. అధిక పాడి ఉత్పత్తిలోని మెళకువలను రైతులకు వివరించారు. గోపాలమిత్రల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శంకరయ్య, ఎం.వెంకటేశ్వరరావు, వీఎల్‌ఓ రామారావు, గోపాలమిత్రలు బోయపాటి నారాయణ, నాగేశ్వరరావు, వెంకట్రావ్, నరసింగరావు, తాజ్‌పాషా, నాగరాజు, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈఓ రూప్‌కుమార్

పోస్టర్లు ఆవిష్కరణ

చలో ఢిల్లీ ధూంధాం పోస్టర్లు..

ఖమ్మం మామిళ్లగూడెం: రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని కోరుతూ ఈ నెల 26న తలపెట్టిన చలో ఢిల్లీ ధూంధాం పోస్టర్లను గురువారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జెర్రిపోతుల పరశురాం మాట్లాడగా.. పాలకుర్తి కృష్ణ, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భద్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్ల బంద్ పోస్టర్లు..



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యూనియన్ల బాధ్యులు

నగరంలో మూడు యూనియన్ల కార్పెంటర్ల జేఏసీ ఆధ్వర్యాన ఈనెల 17 నుంచి 26 వరకు నిర్వహించే బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం ఖమ్మంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పెంటర్ల యూనియన్ల జేఏసీ ఖమ్మం కన్వీనర్ బాణాల చిన్న వీరబ్రహ్మచారి, కార్పెంటర్ల అసోసియేషన్ ఖమ్మం అధ్యక్షుడు బాణాల వీరబ్రహ్మచారి మాట్లాడగా.. కార్యక్రమంలో అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు సోమా నాగరాజుకుమార్, దోనోజు పాపాచారి, దిగజర్ల వెంకన్న, దోనోజు శ్రీనివాసాచారి, సందూరి నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానం కోసం దీక్ష పోస్టర్లు..

తిరుమలాయపాలెం: సమాజాన్ని చైతన్యం చేసేందుకు ఈ నెల 15 నుంచి వచ్చే నెల 14 వరకు నేలకొండపల్లి బౌద్ధ స్థూపం వద్ద చేపట్టే జ్ఞాన దీక్ష పోస్టర్లను గురువారం తహసీల్దార్ పీవీ రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమాజాన్ని చైతన్యం చేయడానికి చేపడుతున్న దీక్షను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహనీయుల ఆశయ సాధనలో భాగంగా భీమ్ దీక్షను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో జిల్లా కోశాధికారి వీవీ రమణ్, కమిటీ సంయుక్త కార్యదర్శి అయిలపొంగు వెంకన్న, స్వేరో కల్చరల్ వింగ్ కళాకారులు కొమ్ము రమేష్, స్వేరో జిల్లా నాయకులు చీమ భూపాలం తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు గాయాలు

నేలకొండపల్లి: మండలంలోని ఓ గోడౌన్‌లో గురువారం హమాలీలు పని చేస్తుండగా.. బస్తాలు ఒక్కసారిగా నెట్ నుంచి కిందపడ్డాయి. ఈక్రమంలో బస్తాల పైనుంచి దూకిన హమాలీలు వెంకటరమణ, సతీష్, వీరబాబులకు గాయాలు కాగా వీరిని ఖమ్మంకు తరలించారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

ఖమ్మం మామిళ్లగూడెం: వివిధ రకాల సమస్యలపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఖమ్మం శాఖ ఆధ్వర్యాన గురువారం అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్లమూడి గీతాంజలి మాట్లాడుతూ.. బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించాలని, ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని, విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలని, ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చావా ప్రణీత్, నగర సంయుక్త కార్యదర్శి అజయ్, వీరభద్ర, చేతన్, రుష్మిత, రాంచరణ్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయ భవనం పరిశీలన

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించినందున మండలంలోని తరుణీహాట్‌లో గల ఓ భవనాన్ని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి గురువారం మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లాతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం తాత్కాలికంగా కార్యాలయాన్ని ఏదులాపురం, పెదతండాల్లో ఏర్పాటు చేసి పాలన చేస్తుండగా.. శాశ్వత ప్రాతపదికన ఉండాలనే ఉద్దేశంతో భవనాన్ని పరిశీలించారు. ఈమేరకు అక్కడి సౌకర్యాలపై ఆరా తీశారు.

'పండగలను కలుషితం చేస్తున్న మతోన్మాద శక్తులు'

ఖమ్మం మామిళ్లగూడెం: రాజకీయ లబ్ధి కోసం ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తూ పవిత్రమైన పండగల పేరుతో దేశంలో మతోన్మాదాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ లాంటి సంస్థలు ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నాయని తంజీమ్ ఎ ఇన్సాఫ్ రాష్ట్ర నాయకుడు, సీపీఐ మాస్ లీడర్ మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. గురువారం ఖమ్మం బాలాజీనగర్‌లో జరిగిన ముస్లిం మైనార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొద్ది రోజుల నుంచి అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు మైనార్టీలను కించపరిచేలా మాట్లాడుతున్నారని, అయినా ఏ ఒక్క రాజకీయ పార్టీ మాట్లాడే పరిస్థితి లేదన్నారు. ముస్లిం, మైనార్టీలు జాగ్రత్తగా ఉండాలని, మత సామరస్యాన్ని కాపాడాలని, ఐక్యత అజెండాగా పని చేయాలని కోరారు. ఎండీ రెహ్మాన్, డాక్టర్ ఖాసిం పాషా, అబ్దుల్, మీరా, జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యూజేఐ సమావేశం

ఖమ్మం సహకారనగర్: వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) సమావేశం గురువారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, నారా సుబ్రహ్మణ్యేశ్వరరావులు జిల్లా అడహక్ కమిటీని ప్రకటించారు. ఇందులో కమిటీ కన్వీనర్‌గా బాచిమంచి రమేష్, కో కన్వీనర్లుగా గడల నర్సింహారావు, దొబ్బల శ్రీధర్, కుమార్, అప్పా, వంశీకృష్ణలు ఉన్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

- **రఘునాథపాలెం:** ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్ష గురువారం రెండో రోజుకు చేరింది. దీక్షకు అన్నం ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు సంఘీభావం తెలపగా.. ఎమ్మార్పీఎస్ నాయకులు తూరగంటి అంజయ్య, గాజుల నరసింహారావులు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఏ ఒక్క ఉద్యోగ నియామకం చేపట్టకూడదని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు మంద గోపాలరావు, కంచర్ల మోహన్, గాజుల కృష్ణారావు, ముత్తయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, సత్యం, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.
- **నేలకొండపల్లి:** మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణపై చేపట్టిన దీక్షా శిబిరాన్ని గురువారం ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు గుండెపొంగు శ్రీకాంత్ సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోళ్ల సురేష్, మాదాసు వెంకన్న, తోళ్ల వెంకన్న, ప్రసాద్, గోపి, తదితరులు పాల్గొన్నారు.
- **తిరుమలాయపాలెం:** మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యాన చేపట్టిన రిలే నిరహార దీక్షలు గురువారం నాల్గవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు చింతిరాల నాగభూషణం మాట్లాడగా.. దీక్షలకు మద్దతుగా సీపీఎం, బీఆర్ఎస్ నాయకులు శ్రీను, గంటా కృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవింద సురేష్, కత్తుల సురేష్, వెంకన్న, గడ్డం సుధాకర్, కిన్నెర రమేష్, కిన్నెర వెంకన్న, వీరభద్రం, నాగయ్య, మల్లయ్య పాల్గొన్నారు.



తిరుమలాయపాలెం: దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

- **కూసుమంచి:** ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యాన శుక్రవారం కూసుమంచిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను నాయకుడు కొమ్ము రోషయ్య ప్రారంభించి మాట్లాడారు. అధ్యక్షులు, నాయకులు, గోపె రవి, పగిడికత్తుల ఈదయ్య, పులిపాటి వెంకన్న, వెంకట్రావు, మల్సూర్, చిన్న భద్రయ్య, రాజు, సుందరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.
- **కామేపల్లి:** మండలంలోని కొత్తలింగాలలో చేపట్టిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పగిడిపల్లి ప్రభాకర్ పాల్గొన్ని మాట్లాడారు. నాయకులు గుండ్ల ఆనందరావు, మన్మథరావు, పాటిబండ్ల ప్రసాద్, నంద్రు వెంకన్న, పగిడిపల్లి కాటయ్య తదితరులు పాల్గొన్నారు.